17 వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 19 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8


## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన 'పట్నం'దంపతులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి18)ః జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి దంపతులు ఆదివారం హైదరాబాద్ లోని స్పీకర్ నివాసంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా శాలువతో సన్మానించి పూల మొక్కను అందించారు. అనంతరం కొద్దిసేపు జిల్లా అభివృద్ధిపై స్పీకర్‌తో చర్చించారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి - కెఎల్ఆర్ సమక్షంలో చేరిన బీఆర్ఎస్ నాయకులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 18): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఆదివారం నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యదర్శి డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, లేమూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు గుల్వి జంగయ్య, గుల్వి దేవేందర్, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు ముచ్చర్ల నర్సింహతో పాటు, ఎండి రహీమ్, ధన్నారం రవీందర్, గోల్కోండ సుధాకర్, గంగెరి నర్సింహ,గుల్వి అశోక్, జంగిలి ఇస్తారి సుమారు 80 మంది నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహరెడ్డి, మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, సీనియర్ నాయకులు చిగురింత నర్సింహరెడ్డి, కృష్ణ నాయక్, రాణప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ప్రచారకమిటీ సభ్యుడు సరికొండ మల్లేష్, మండల కోఆర్డీనేటర్ ఎండి.అఫ్జల్‌బేగ్, మాజీ సర్పంచ్ కొండారెడ్డి,సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎస్.జగన్, సిద్దేశ్వర్‌గౌడ్, నవీన్, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, మద్‌పాల్‌రెడ్డి, బుక్క పాండురంగారెడ్డి, వరికుప్పల బాబు, విస్లావత్ శ్రీకాంత్, ఇంద్రారెడ్డి, బి.భూపాల్‌రెడ్డి, ఎం.బాస్కర్, జి.రవీందర్‌రెడ్డి, గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాషాంశెట్టి కిషన్, వి.పవన్, మల్లయ్య, రాకేష్ గౌడ్, యుగేందర్ గౌడ్,ఎం. శేఖర్, జి.బలవంత్‌రెడ్డి, అంజిరెడ్డి, గిరి, సాయికిరణ్ గౌడ్, ప్రవీణ్, రఘునందన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ విద్యార్థులకు... సేవలు మరువలేని

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పేద ప్రజలకు నిరంతరం కంటి వైద్య సేవలు
- అనాధ పిల్లలకి ఉచితంగా విద్య..
- బాల గ్రామ్ లో... ఘనంగా వార్షికోత్సవం
- ఎమ్మెల్యేను సన్మానించిన.. క్రిస్టియన్ ఫాదర్స్





యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 18): యాచారం మండల పరిధిలో తక్కల్లపల్లి తండా సమీపంలో సెయింట్ గ్రీ గోరియస్ బాల గ్రామ్ లో 39వ వార్షికోత్సవం ఫాదర్ పప్పా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల గ్రామ్ అనాధ పిల్లలకు సేవలు మరువలేని వి అని వారి సేవలను కొనియాడారు. మిగతా 2లో

# ఇంకెన్నాళ్లు ఈ అద్దె భవనాలు

- ఏడేళ్లు దాటినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే
- ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న గత ప్రభుత్వం
- కొత్తగా మంజూరు చేసినవన్నీ అద్దె భవనాల్లోనే
- మౌలిక వసతులు లేక గురుకుల విద్యార్థులు ఇబ్బందులు
- మైదానాలు లేక ఆటపాటలకు దూరం
- నిర్వహణలోపంతో పక్క జిల్లాకు తరలిన వైనం




వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః ఆర్భాటంగా గురుకులాలు మంజూరు చేస్తూ వెళ్లిన ప్రభుత్వం వాటికి సొంత భవనాలు నిర్మించక పోవటంతో గురుకుల పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాకు మంజూరైన గురుకులాలు వాటి నిర్వహణ బాధ్యతలు గాలికొదలటంతో కొన్ని గురుకులాలు పక్క జిల్లాకు తరలి వెళ్లాయి.. మరికొన్ని చోట్ల కొందరు ప్రైవేటు వ్యక్తులు కొత్త భవనాలు నిర్మించి మరీ గురుకులాలకు అద్దెకిచ్చారు. కొన్ని చోట్ల గురుకులాల నిర్వహణకు అద్దె భవనాలు కూడా సమకూర్చక పోవడంతో అవి పక్క జిల్లాల్లో నిర్వహిస్తున్నారు. మిగతా 3లో



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



## పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 18): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోచారం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ మూడవ వార్డు పరిధిలోని ఎల్ఐజి కాలనీలో శుభ్రత పరిశుభ్రతపై స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐజి కాలనీలో శుభ్రత పరిశుభ్రతపై మనమందరం సమిష్టిగా పోరాడి కాలనీని అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఇందుకు మున్సిపాలిటీ మాత్ర మే కాకుండా ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఎవరైనా చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేస్తే జరిమాన తప్పదని హెచ్చరించారు. మున్సిపల్ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి కాలనీని పూర్తిగా శుభ్రపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వాణి, కాలనీ నాయకులు అర్జున్ యాదవ్, కాశీనాథ్ యాదవ్, అంజనేయులు గౌడ్, బుచ్చయ్య, రాజు యాదవ్, మున్సిపాలిటీ సిబ్బంది సాయితేజ, సూపర్‌వైజర్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమితులైన రమేష్ మహారాజు

★ శుభాకాంక్షలు తెలిపిన తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనసే నాగప్ప

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం రమేష్ మహారాజ్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమితులైన ఎం రమేష్ మహారాజ్ ఆదివారం తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎం రమేష్ మారాజు నివాసంలో తాండూరు మండల నాయకులు, తాండూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్ కోతి గోపాల్ ఘనంగా సన్మానించారు, ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు



# వైభవంగా పీర్జాదిగూడ విష్ణుపూరి వీరాంజనేయ దేవస్థానం బ్రహ్మోత్సవాలు





మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): పీర్జాదిగూడ లోని విష్ణుపురి కాలనీలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం షోడశ (16వ ) వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా ఆదివారం నిర్వహించిన స్వామి వారికి 108 కళశాలతో శతఘట్టబిశేకం, 1008 అరటి పండ్లతో అర్చన, నిత్య హోమం, మహాపూర్ణహుతి వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా జరిగింది. అనంతరం కృష్ణ మూర్తి నేతృత్వంలోఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ,ఆలయ శాశ్వత అన్నదాత కృష్ణ మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు రాంగోపాల్ వర్మ,ఆకుల రాజు,అంబ దాస్, బాబు రావు, యాదగిరి, నాగేశ్వర్, రాము ఆచారి, వినాయక్, వినయ్, రఫీక్, శశికాంత్, గోవింద్, ఉమేష్, సాయినాథ్ మరియు ఆలయ పూజారులు కరుణాకర్ ఆచార్యులు, వేణుగోపాల్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): పరిగి పట్టణ కేంద్రంలోని కే.ఏ.ఆర్ గార్డెన్స్ లో బొంపల్లి గ్రామ వాస్తవ్యులు రాకొండ జయమ్మ, రాకొండ నారాయణరెడ్డి కూతురైన (వధువు) నిహారిక,(వరుడు) శ్రీకాంత్ రెడ్డి వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బొంపల్లి అంతిరెడ్డి , పోతిరెడ్డిపల్లి రాఘవేంద్ర రెడ్డి ,యాదవ రెడ్డి ,మైలారం రాములు ,నరసింహారెడ్డి , సుల్తాన్ పూర్ రాంరెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,నాయకులు, కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్...షైన్...

- అబ్బురపరచిన డ్రోన్ విన్యాసాలు
- సిఎంఆర్ ఫ్యామిలీ మాల్ ఆధ్వర్యంలో వినూత్న ప్రదర్శన
- సాంకేతిక అద్భుతానికి తోడైన ఫ్యాషన్ షో





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఒకటీ కాదు రెండూ కాదు వందల సంఖ్యలో డ్రోన్స్ ఆకాశాన్ని చుట్టేశాయి. వీక్షకుల కళ్ల ముందు డ్రోన్స్ ఆకాశాన్ని చుట్టేశాయి. నగరవాసుల్ని ఆశ్చర్యానుభూతులను అందించాయి. నగరానికి చెందిన ప్రముఖ వస్త్రాభరణాల సంస్థ సిఎంఆర్ ఫ్యామిలీ మాల్ ఆధ్వర్యంలో కుకట్‌పల్లిలోని కైత్లాపూర్ గ్రౌండ్‌లో నిర్వహించిన మెగా డ్రోన్ షో పేరిట వందల సంఖ్యలో డ్రోన్లు వందల అడుగుల ఎత్తున చిత్ర విచిత్ర విన్యాసాలు చేయడం నగరవాసుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ షోలో సిఎంఆర్ సంస్థ కు సంబంధించిన విశేషాలను, తాము అందిస్తున్న విభిన్న రకాల ఉత్పత్తులు, ప్రత్యేకతలను వివరించింది. దాదాపుగా అరగంట పైగా సాగిన ఈ ప్రదర్శన కొత్త పుంతలు తొక్కుతున్న సిటీ బిజినెస్ ట్రెండ్స్‌కు నిదర్శనంగా సాగింది. నగధగలు...మోడల్స్ హొయలు... మరోవైపు సిఎంఆర్ లెగసీ ఆఫ్ జ్యువెలరీ ఆధ్వర్యంలో నిర్వ్హించిన గ్లామ్ వాక్ కూడా కళ్లు జిగేల్మనిపించింది. సిఎంఆర్‌కు మాత్రమే ప్రత్యేకించిన ఆభరణాల విశిష్టతలకు ఈ ప్రదర్శన అద్దం పట్టింది. బిగ్ బాస్ ఫేం జెస్సీ సారథ్యంలో జరిగిన ఈ ర్యాంప్ వాక్ లో అందమైన మోడల్స్ ఆభరణాల అందాలను మేనిపై మెరిపిస్తూ జ్యువెలరీ ప్రియులను ఆకట్టుకున్నారు. వైవిధ్యభరిత అనుభూతి అందించాలనే... ఈ సందర్భంగా సిఎంఆర్ ఛైర్మన్ ఎండి సత్యనారాయణ మాట్లాడుతూ నగరవాసులకు వైవిధ్యభరిత అనుభూతిని అందించడానికే వ్యయప్రయాసలను పట్టించుకోకుండా డ్రోన్ షో నిర్వహించామన్నారు. కనీసం 3 నెలల ముందు నుంచే ఈ ప్రదర్శనకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభించామని, ఈ షో నిర్వాహణ కోసం సాంకేతిక నిపుణులు ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి తరలివచ్చారని వివరించారు. ఉత్పత్తుల్లో మాత్రమే కాదు ప్రమోషన్ ఈవెంట్స్‌లో కూడా తమదైన విశిష్టతను ప్రదర్శించారంటూ ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు, అహుతుల్లో పలువురు సిఎంఆర్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు.

# అనాధ విద్యార్థులకు... సేవలు మరువలేని



**మొదటిపేజీ తరువాయి...** ఈ పాఠశాలలో 650 మంది విద్యార్థులు ఉండగా.. 140 మంది విద్యార్థులకు విద్యను అందించడం.. వారిని ఎమ్మెల్యే అభినందించారు. నల్లగొండ. రంగారెడ్డి. హైదరాబాదు జిల్లాల కాకుండా నిరు పేద ప్రజలందరికీ అతి తక్కువ ధరలకు కంటి ఆసుపత్రి నుంచి కంటి ఆపరేషన్లు. మందులు రోగులకు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. 39 సంవత్సరాల నుండి సేవ చేయడం ఏసు క్రీస్తు వారిని విద్యార్థులందరినీ దీవించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఫాదర్ పప్పా శాల్వాతో సన్మానించారు. క్రిస్టియన్ ఫాదర్స్ తో ఎమ్మెల్యే భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల గ్రామ్ లో సీనియర్ స్టూడెంట్స్ తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులతో డాన్సులు. నాటకాలు ప్రదర్శించారు. కంటి ఆసుపత్రికి. బాల గ్రామ కి రాష్ట్ర ప్రభుత్వము నుండి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ మార్ తెగుడాల్లాన్ మెట్రో పాలె. డాక్టర్ మోహనోన్ మార్. ప్రిన్సిపల్ రేచల్. కంటి ఆసుపత్రి డాక్టర్ శే బా. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు. జ్యోతి శ్రీనివాస్ నాయక్. అమృాఎత సాగర్. అంగోత్ వెంకటేష్. ముచ్చర్ల సంపత్. ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు ఈ అద్దె భవనాలు

**మొదటిపేజీ తరువాయి...** ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో కొనసాగాల్సిన నాలుగు గురుకులాలు రంగారెడ్డిలో కొనసాగుతుండగా.. అందులో రెండు మళ్లీ జిల్లాకు తీసుకువచ్చారు. జిల్లాలో కొనసాగుతున్న గురుకులాలు సైతం ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయి. మైదానాలు లేక విద్యార్థులు ఆటపాటలకు దూరమైతున్నారు. తల్లిదండ్రులు వచ్చినప్పుడు వారి పిల్లలతో మాట్లాడేందుకు సైతం చోటు కరువయింది. దీంతో చేసేది లేక గేటు పైనుంచే బయట నుంచే మాట్లాడి తెచ్చిన వస్తువులు సైతం గేటుపైనుంచే ఇచ్చి వెళ్లాల్సిన దుస్థితి. ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు చెల్లించిన అద్దె డబ్బులు ఖర్చు చేస్తే ఇప్పటి వరకు కొత్త భవనాలే తయారయ్యేవని జిల్లా ప్రజలు వాపోతున్నారు. అయితే ప్రభుత్వం ఇంకా అధికారికంగా కొత్త భవనాలపై ప్రకటన చేయనప్పటికీ కలెక్టర్ ఆదేశంతో జిల్లాలో అధికారులు ఇటీవల గురుకులాలకు స్థలాలు గుర్తించే పనిలో పడ్డారు.

అద్దెభవనాలు.. ఇరుకు గదులు..

గతంలో నియోజకవర్గానికి రెండు చొప్పున గురుకుల పాఠశాలలుండగా తెలంగాణ ప్రభుత్వం కొలువు దీరాక ఒక్కో నియోజకవర్గంలో నాలుగు గురుకులాల చొప్పున మంజూరు చేసింది. దీంతో జిల్లాలో గురుకులాల సంఖ్య 24కు చేరింది. గతంలో ఉన్న ఎనిమిది గురుకుల పాఠశాలలకు సొంత భవనాలుండగా తరువాత మంజూరైన గురుకులాలన్నీ అద్దె భవనాల్లో ప్రారంభించారు. ఏడేళ్లు దాటినా నేటికీ వాటికి సొంత భవనాలు నిర్మించలేదు. దీంతో కొన్ని గురుకుల పాఠశాలలు రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతుండగా.. ఉన్న పాఠశాలలకు సైతం సక్రమంగా భవనాలు లేక ఇబ్బందులు తప్పటంలేదు.

చాలా వరకు అద్దె భవనాలు...

ఇరుకు గదుల్లో నెట్టుకొస్తున్నారు. దీంతో పక్క జిల్లాలో ఇప్పటికే మూతబడిన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాల దృష్టి గురుకుల పాఠశాలలవైపు మళ్లింది. గురుకుల పర్యవేక్షణాధికారులకు పర్సంటేజీలు ఇచ్చి వికారాబాద్ జిల్లాలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలు మూతబడిన తమ కళాశాలల భవనాలు వచ్చేలా వారితో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

జిల్లా దాటిన మహిళా డిగ్రీ కళాశాల

ఏడేళ్ల క్రితం జిల్లాకు సాంఘిక సంక్షేమ శాఖ నుంచి మహిళా డిగ్రీ కళాశాల మంజూరైంది. భవనం నిర్మించే వరకు జిల్లాలోని కొత్తగడిలో కొనసాగించేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆ కళశాల ను రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో నిర్వహించారు. అక్కడ కళాశాల వారు తమకు స్థలాభావం ఉందనడంతో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని మెయినాబాద్‌కు మార్చారు. అక్కడ ఓ ఏడాది పాటు నిర్వహించిన అనంతరం చేవెళ్ల మండలం తోల్‌కట్ట సమీపంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాల భవనానికి మార్చారు. ప్రస్తుతం ఆ భవానికి రూ.ఆరు లక్షలకు పైగా అద్దె చెల్లిస్తున్నారు. రెండేళ్ల క్రితం పరిగిలో పరిగి, బురాన్‌పూర్‌కు చెందిన రెండు బీసీ గురుకుల పాఠశాలలు ప్రారంభించారు. వీటిలో ఒక్కో భవనానికి రూ.98 వేల చొప్పున అద్దె చెల్లించేవారు. రెండేళ్ల అనంతరం సమస్యలసాకుతో బురాన్‌పూర్ బీసీ గురుకుల పాఠశాలను చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ల ఇంజనీరింగ్ కళాశాలకు మార్చారు. పరిగి గురుకులానికి చెందిన మూడు తరగతులు సైతం పక్క జిల్లాకు మార్చారు. ఇటీవలే అందులో ఒకటి మళ్లీ పరిగికి తీసుకువచ్చారు. గిరిజన బాలికల గురుకులాన్ని సైతం జిల్లా దాటించారు. గతంలో ఈ పాఠశాలకు రూ.98వేలు ఉండగా మార్చిన తర్వాత నెలకు రూ.10లక్షల చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పుకొన్న గత ప్రభుత్వం..వాటికి అవసరమైన భవనాలు, మౌలిక వసతులు మాత్రం కల్పించలేదు. నూతన ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకున్నా అధికారులు అనువైన స్థలాలు వెతికే పనిలో ఉన్నారు.

## అందరికీ ప్రయోజనం

### ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై. గీత

గురుకులాలు మంజూరైన చోటే నిర్వహిస్తే విద్యార్థులు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులతో పాటు స్థానికంగా వ్యాపార వర్గాలకూ ప్రయోజనం చేకూరుతుంది. ప్రతి మండలంలో ప్రభుత్వ ఖాళీ భవనాలు అందుబాటులో ఉన్నా శాఖల మధ్య సమన్వయ లోపంతో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారిస్తే స్థానికంగానే గురుకులాలకు సొంత భవనాలు అందుబాటులోకి వస్తాయి.



## అంతర్గత సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, జెడ్పి చైర్‌పర్సన్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః దోమ మండల పరిధిలోని అయినాపూర్, లింగన్ పల్లి, దోమ అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా వచ్చి మొట్టమొదటి సారిగా ఉధన్ రావు పల్లి గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వికారాబాద్ జిల్లా చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అంతర్గత సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ సునితా రెడ్డి మాట్లాడుతూ.. ఎల్లవేళలా గ్రామానికి ప్రతి విషయంలో ముందుంటానని తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నూతనంగా కావాలని గ్రామ పెద్దలు కోరగా తప్పనిసరిగా అవకాశం వచ్చిందంటే దోమ మండలంలో ఉధన్ రావు పల్లి ముందంజలో ఉంచుతామని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 20 .కోట్ల నిధులను ఆదివారం రిలీజ్ చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. వెనుకబడిన గ్రామాలకు ముందుండాలని సహకరించాలని తెలిపారు. అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ముందుగా నిర్మించిన కాకుండా నూతనంగా సిసి రోడ్లు ఎక్కడైతే లేకుండా ఉన్నాయో అక్కడ ప్రిఫరెన్స్ ఇవ్వండి ఆ తరువాత ఎక్కడైతే బాగులేవో అక్కడ ప్రిఫరెన్స్ ఇవ్వండి గ్రామాలలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, రాఘవేందర్ రెడ్డి ,ఎంపీటీసీ విజయగోపాల్ గౌడ్ ,దోమ ఎంపిటిసి అనిత యాదయ్య గౌడ్ , లింగన్ పల్లి సర్పంచ్ బల్ల వెంకట్ రాణి, సెక్రటరీ చంద్రశేఖర్ ,ఏఈ, మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి గ్రామ యువ నాయకులు కృష్ణ , పి, రమేష్,గోపాల్ ,రమేష్ , బురాన్, జీ నర్సింలు, బి యాదగిరి ఆంజనేయులు, గ్రామ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ఏయూాలో నెట్ జీరో ఎమిషన్స్ ఎలక్ట్రికల్ వెహికల్ ఆర్ హైడ్రోజన్ పై పానెల్ డిస్కషన్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 18): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ ఆధ్వర్యంలో నెట్ జీరో ఎమిషన్స్ ఎలక్ట్రికల్ వెహికల్ ఆర్ హైడ్రోజన్ పై పానెల్ డిస్కషన్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ వెహికల్ వినియోగం లోపాలను హైడ్రోజన్ ప్రయోజనాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రొ.కె.శ్రీనివాస చలపతి, హెడ్ మెకానికల్ ఇంజనీరింగ్ డా.సికిందర్‌బాబా, అసోసియేట్ ప్రొఫెసర్ డా.కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్యువెల్లర్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన తులసి జ్యువెల్లర్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పలో వ్యాపార సంస్థలు రావడంతో దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రస్తుత మార్కెట్ లో పోటీని తట్టుకొని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిచలాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ యువజన నాయకులు ప్రభు, జ్యువెల్లర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆనంద్ కుమార్‌ని సన్మానించిన నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః దోమ మండల కి నూతనంగా వచ్చిన ఎస్ ఐ ఆనంద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. దోమ మండలప్రజల కు ప్రతి ఒక్కరికి ఎల్లవేళల సహకరిస్తానని ఏ సమస్య వచ్చిన స్వయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం దోమ మండల అధ్యక్షుడుమేకల గోవర్ధన్, వికారాబాద్ జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్ దోర్నాల్ పల్లి మాజీ ఉపసర్పంచ్ అనిల్ కుమార్, రాములు, వెంకట్ రాములు, మేకల నరసింహులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

### రోడ్డు దాటుతుండగా వ్యక్తిని ఢీ కొట్టిన టిప్పర్



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. కొడంగల్ ఎస్సై భరత్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు..కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన తిమ్మాని నర్సప్ప (60) ఆదివారం పొలం పనులు ముగించుకొని గ్రామానికి వెళ్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా కంకర లోడ్‌తో అతివేగంగా వెళ్తున్న టిప్పర్ ఢీ కొట్టింది. ప్రమాదంలో నర్సప్ప శరీరం రెండు ముక్కలుగా రోడ్డుపై పడిపోయి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్లకు చెందిన డ్రైవర్ చాకలి ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు

### మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 18); మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ లోని శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బంజారా సోదర సోదరీమణులకు సేవా లాల్ మహారాజు జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఆశీర్వదించడం మీ అందరికీ ధన్యవాదాలు అని అన్నారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులతో దేవాలయ నిర్మాణాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, అనిల్ కుమార్ యాదవ్,బొక్క రాజేందర్ రెడ్డి, ధనలక్ష్మి రాజకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్క ల కామేష్ రెడ్డి, సిద్దా ల బీరప్ప గడ్డ మీది లక్ష్మణ్, మేకల రవీందర్, జటావత్ శీను నాయక్, కో ఆప్షన్ నెంబర్ జటావ త్ రవి నాయక్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు, మాచర్ల అవినాష్ , మీర్పేట్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శెట్టి పల్లి లో ముగిసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18 ) మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు స్వామివారి కల్యానంద పాటు రథోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి ఆదివారం ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి అర్చకులు ప్రత్యేక పూజలు, అనంతరం బ్రహ్మంగారి నాటకోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ నాటకం ప్రదర్శన మూడు రోజులపాటు కొనసాగుతుందని ఆది వారంతో నాటక ప్రదర్శన ముగి సిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, ఆలయ చైర్మన్ సింగని శ్రీను, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, గ్రామస్తులు చింతల శ్రీను, జంగా చారి, కృాఎష్ణ ప్రసాద్, కృాఎష్ణారావు, చంద్రమౌళి, అర్థం ప్రసాద్, నరసింహ, వెంకటాచారి, వెంకటయ్య, గుర్రం కేశవులు, మధు, సురేష్, మల్లేష్ తదితరుల పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు

**-టిఆర్ఎస్ కార్పొరేటర్ నరేందర్ (నందు) కాంగ్రెస్‌లో చేరిక -మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి -లక్ష్మారెడ్డిచేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం..**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 18); పార్లమెంట్ ఎన్నికల తర్వాత భారత రాష్ట్ర సమితి పార్టీ కనుమరుగు అవుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శాసనసభ్యులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ కార్పొరేటర్ నరేందర్ (నందు) సహా పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కె ఎల్ ఆర్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తామని అన్నారు. భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ శ్రేణులు కాంగ్రెస్లో చేరి తమ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ నాయకులు చిగిరింత నరసింహారెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, బడంగ్పేట్, మీర్పేట్ కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత భారత రాష్ట్ర సమితి కనుమరుగు అవుతుందని ఆయన తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలలో స్కావెంజర్లును నియమించాలి

**-పాతపెన్షన్ విధానం అమలు చేయాలి -ఈహెచ్ఎస్‌ని అమలు చేయాలి**

**-టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 18) :ప్రభుత్వ పాఠశాలలలో స్కావెంజర్లును నియమించాలని టీపీయూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో పారిశుద్ధ కార్మికులను నియమించి పాఠశాలల పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. 317 జీవో ద్వారా స్థానికతను తుంగలో తొక్కి వేరే జిల్లాలకు బదిలీ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులను తిరిగి స్థానికత ఆధారంగా ప్రత్నామ్నాయ అవకాశాలు కల్పించి రంగారెడ్డి జిల్లాకు తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెం 57 ద్వారా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు నోటిఫికేషన్ ఆధారంగా పాతపెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కొత్త ప్రభుత్వ ఎన్నికల మానిఫెస్టో అమలులో భాగంగా సీపీఎస్ విధానం రద్దు చేసి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానం అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక భద్రత కల్పించాలని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రైవేట్ ఆసుపత్రులలో హెల్త్‌కార్డుల ద్వారా చికిత్స అందించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హెల్త్‌కార్డులు ఏ ఆసుపత్రులో కూడా అంగీకరించలేదన్నారు. కొత్త ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని ఈహెచ్ఎస్‌ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను సత్వరమే ప్రభుత్వం ప్రకటించాలని, పీఆర్సీ ఇవ్వాలన్నారు. న్యాయపరమైన వివాధాలను పరిష్కరించి మల్టిజోన్–లో నిలిచిపోయిన బదిలీలను, పదోన్నతులు అమలు చేయాలని కోరారు.

# కరాటే పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం

### ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం



యాచారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): యాచారం మండలంలోని వివిధ పాఠశాలలు చదువుతున్న విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీలో పాల్గొని తమ ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈనెల 11న అంతర్జాతీయ కరాటే పోటీలు ఇండోర్ స్టేడియంలో నిర్వహించగా పోటీలో విద్యార్థులకు తమ ప్రతిభను ఘనపరిచిన వివిధ పాఠశాల విద్యార్థులు 4 గోల్డ్ మోడల్స్. 3 సిల్వర్ మోడల్స్ .3 బ్రౌన్స్ బ్రాంచ్ మోడల్స్ గెలుచుకున్నారు. గెలుపొందిన వారికి ఆదివారం బహుమతులను అందజేశారు. విజేతలకు మాస్టర్లు రాజశేఖర్. రోజా బహుమతులు అందజేశారు. వీరికి కరాటే నేర్పిస్తున్న మాస్టర్ రోజా సీనియర్. మాస్టర్ పయోనిర్ . కరాటే అసోసియేషన్ ట్ ఫౌండర్ రాజశేఖర్ అభినందించారు. ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని.. విద్యార్థులందరూ కరాటిపై దృాఎష్టి సారించాలని సూచించారు.

# చేవెళ్ల ఏసీపీని కలిసిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 18) :చేవెళ్ల నూతన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ కిషన్‌గౌడ్ ఆదివారం చేవెళ్లలోని ఏసీపీ కార్యాలయంలో తంగడపలిల మాజీ సర్పంచ్ రాములు, నాయకులు సత్తయ్యగౌడ్, చంద్రయ్యగౌడ్, సుధాకర్, ఆలూర్ సొసైటి డైరెక్టర్ గోపాల్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# 108 సిబందితో 108వ వారం జ్ఞానమాల

## కీసరలో వైభవంగా కొనసాగుతున్న అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం



కీసర,మేజర్ న్యూస్:బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి ఇచ్చిన పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగమని కీసర మండల 108 వైద్య బృాఎందం పేర్కొన్నారు. అధివారం కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108వ వారం జ్ఞానమాల కార్యక్రమం 108వైద్య బృాఎందం ముఖ్యఅతిథిగా వైభవంగా జరిగింది. 108 ఈ.ఎం.టి చిత్రం రవి, బృాఎందం బాబాసాహెబ్ విగ్రహంకు జ్ఞానమాల సమర్పించి ప్రసంగించారు. 108 ఉద్యోగులుగా తాము అందిస్తున్న సేవలను కీసర మండల అంబేద్కర్ సంఘం గుర్తించి జ్ఞానమాల కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం గర్వంగా ఉందన్నారు. ఉద్యోగ బాధ్యతతో కీసరకు వచ్చిన నాటినుండి ఎక్కడి వారు తమను ఎంతో ఆత్మీయతతో సహకరిస్తున్నారని అందే స్థాయిలో తాము అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఐక్యమత్యంతో ఊరూరా యువతను మేల్కొలపాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఆంజనేయులు, మహేందర్, కుమార స్వామి, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కాని కుమార్, వేణుగోపాల్, కోశాధికారి శ్యామ్ ,సంయుక్త కార్యదర్శులు: కంచెమిది సంతోష్, మొరుగు నవీన్, బత్తుల ఆంజనేయులు, గంగి సుధాకర్, కట్ట శంకరయ్య, దాయర ఐలయ్య లతోపాటు పెద్దలు : కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, మాజి అధ్యక్షులు మొరుగు రవీందర్, మాజి జనరల్ సెక్రెటరీ దాయర శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, రోండ్ల కృాఎష్ణ, శీలం మల్లేష్, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శీలం శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గ స్వచ్ఛ భారత్ కన్వీనర్ చినింగని సుధాకర్ ,కీసర గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, బిజెపి కీసర గ్రామ శాఖ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ రెడ్డి, కీసర మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు గోరంటి ప్రవీణ్ రామరం రమేష్ , తుడుం అగమయ్య , సుమన్ బన్నీ, పండుగ రాజలింగం ముదిరాజు ఎర్ర సాయిలు, తుడుం బాల కృాఎష్ణ, ఆర్‌సిఎం ప్రకాష్, వూంద్రు పవన్‌లు పాల్గొన్నారు.

# భూకైలాస్‌ను దర్శించుకున్న రూరల్ సీఐ అశోక్ కుమార్

**- మహా శివునికి ప్రత్యేక పూజలు - సన్మానించిన వ్యవస్థాపకులు వాసు పవార్ నాయక్**



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): తాండూరు మండలం అంతారం తాండాలో వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానాన్ని తాండూరు రూరల్ సీఐ అశోక్ కుమార్ దర్శించుకున్నారు. ఆదివారం దేవాలయంలో మహా శివున్ని దర్శించుకున్నారు. ఆలయ పండితుల మంత్రోచ్చరణల మధ్య మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొదటి సారి భూకైలాస్ ను సందర్శించిన రూరల్ సీఐ అశోక్ కుమార్ ను దేవాలయ వ్యవస్థాపకులు వాసు పవార్ నాయక్ శాలువాతో సన్మానించారు. ప్రకృతి రమణీయత మధ్య కొలువైన భూకైలాస్ దేవాలయం అద్భుతంగా, ఆహ్లాదకరంగా ఉందని ర సీఐ అనుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాండా వాసులు రాము, పెద్దలు ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డిచ జిల్లా కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా

యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): మేజర్ న్యూస్ :(ఫిబ్రవరి18) యాలాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి విన్నపం మేరకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ద్వారా ఆదివారం మండల కేంద్రంలో గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.10 లక్షల చొప్పున మంజూరైన నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు,సిసి రోడ్డు పనులు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నుంచి సిసి రోడ్డు పనులను ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,జిల్లా కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన లోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని,అన్నారు అనంతరం దేశంలోఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు.ఈ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య,గంతల్



మొయినొద్దీన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూస శేఖర్ గోనెగారి శ్రీనివాస్,చిన్న, సనీకారం లాలు, కరాటే వెంకటేష్,ఉప్పలి నర్సింలు,దూస వెంకటేశం మ్యాదరి నవీన్,అనిల్,బోయిని ఉమేష్, చిట్లపల్లి రాజు,అంజి ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమల అభ్యునతికి ఆ సంఘం నిరంతరం కృషి చేయాలి

**హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ**




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 18) : కురుమల అభ్యునతికి ఆ సంఘం నిరంతరం కృషి చేయాలని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. నగరంలోని కురుమ సంఘం భవనం లో మేడ్చల్ జిల్లా నూతన క్యాలెండర్‌ను ఎం.ఎల్.సి యెగ్గ మల్లేష్, రాష్ట్ర నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ, జిల్లా అధ్యక్షుడు చీరాల సురేష్ కురమలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చీర వినోద్, కె.మహేష్, గొంగళ్ళ వెంకటేష్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): కొడంగల్ పట్టణంలోని గాయత్రి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కన్నోజు వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఈ నెల 21 నుంచి ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొడంగల్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల గాయత్రి నర్సింగ్ హోమ్‌లో ప్రతీ బుధవారం 50 సంవత్సరాలు పైబడిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులు అందించనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ప్రతీ ఆదివారం నేత్ర వైద్యులు కన్నోజు గోవర్ధన్‌చారి కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు అందించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా శివస్వాముల జ్యోతిర్లింగ పడి పూజ



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలోని తుంకిమెట్ల మల్లప్ప ఇంట్లో శివస్వాములు ఆదివారం జ్యోతిర్లింగ పడి పూజను ఘనంగా నిర్వహించారు. పడిపూజలో హస్నాబాద్ గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన 300 మంది శివస్వాములు హాజరై శివనామస్మరణతో మారుమోగించారు.

## ఘనంగా శివస్వాముల పల్లకీ సేవ



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): కొడంగల్ పట్టణంలోని గాడిబావి శివాలయం నుంచి మహదేవ శివాలయం వరకు శివ స్వాములు ఆదివారం పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ పల్లకీ సేవలో పాల్గొన్నారు. శివస్వాములతో కలిసి భక్తిశ్రద్ధలతో శివనామస్మరణతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో శివస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

### బ్రహ్మోత్సవాలకు మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్‌ను ఆహ్వానించిన మాజీ సర్పంచ్, ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు



కద్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): కద్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయంలో ఈనెల 20 నుండి 26వరకు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావిస్తున్నట్లు తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు, ఉత్సవకమిటి చైర్మన్ తిరునగరి వేణుగోపాల్‌లు తెలిపారు. ఈ ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల నుండే కాకుండ జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని, స్వామివారి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఆలయకమిటి, ఉత్సవ నిర్వాహణ కమిటిల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లుగావిస్తున్నట్లు వారు వివరించారు. ఈ మేరకు లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆదివారం కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్‌తో పాటు వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులను కలిసి ఆహ్వానించినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి, పాలాది ఆంజనేయులు , వేణుగోపాల్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచంద్రయ్య, అశోక్, రాజేందర్ తదితరులు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 18 : మండలంలోని మేడిగడ్డ గ్రామపంచాయతీ చెందిన వీ. కృాష్ణ (41) అనుమానాస్పద స్థితిలో మృాతి చెందినట్లు ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృాతుడు ఈనెల 16న కూరగాయలు తేవడానికి ఇంటి నుండి వెళ్లి అదే రోజు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై భారత్ పెట్రోల్ పంప్ సమీపంలో ద్విచక్ర వాహనం నుండి కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడన్నారు. కొంతమంది ఇచ్చిన సమాచారం మేరకు కృాష్ణ భార్య నీల ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లి వెంటనే కృాష్ణను హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఈనెల 18న కృాష్ణ మృాతి చెందాడని ఎస్ఐ తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ శ్యాంసుందర్.. బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి

### ఆయన మృతి పట్ల యాచారం పోలీసులు సంతాపం



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 18):యాచారం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై హెడ్ కానిస్టేబుల్‌గా మాడుగుల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మేకల శ్యాంసుందర్ అనారోగ్యంతో ఆస్పత్రిలో ఆదివారం మర ణించారు. ఆయన స్వగ్రామం ఇబ్ర హీంపట్నం మండలం. గ్రామం నాయినం పల్లి భార్య. కుమారుడు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విధి నిర్వహణలో ఎంతో చాక చక్యంగా పనిచేస్తూ అందరి మనల్ని పొందిన శ్యాంసుందర్ ఇక లేడని తెలిసి పోలీస్ శాఖ అధికారులు తోటి మిత్రులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన మృాతికి సంతాపం తెలియజేశారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

### ★ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ★దెబ్బడగూడ గ్రామానికి చెందిన కీర్తనకు రూ.1.50 లక్షలు ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్యే

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): అనారోగ్యంతో బాధపడుతూ తక్షణ ఆరోగ్య పరిష్కారం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద పేద కుటుంబాలలో భరోసా నింపుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన పి.కీర్తన అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. మెరుగైన చికిత్సకోసం ఆర్థిక తోడ్పాటుకై స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే సబితారెడ్డిని సంప్రదించగా సీఎం రిలీఫ్ పండ్ ద్వారా ఎల్‌ఓసీ( లేటర్‌ఆఫ్ క్రిడిట్)తో రూ. 1.50 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భగా ఆమె మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాల ఆరోగ్యాలకు ముఖ్యమంత్రి సహయనిధి భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈసందర్భంగా బాధిత కుటుబం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిడిలు చెల్లించిన గొల్లకురుమలందరికి ప్రభుత్వం న్యాయం చేయాలి

### – బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యాయాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రెండో విడత గొర్రెల పంపిణికి నిర్ణీత రుసుమును డిడిల రూపంలో చెల్లించినప్పటికి నెలలు గడుస్తున్నా గొర్రెల పంపిణీ జరుగడం లేదని భారతీయ జనతాపార్టీ మాడ్గుల ఉపాధ్యక్షులు, యాదవసంఘం నాయకులు కడారి జంగయ్యాయాదవ్ అన్నారు. ఒక్కో యూనిట్‌కు 40వేల పైచిలుకు రుసుము చొప్పున ప్రభుత్వానికి చెల్లించిన గొల్లకురుమలు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల్లో వందలాది మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఫిరోజ్‌నగర్ (పేట) గ్రామంలో ఆదివారం జంగయ్యాయాదవ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో డిడిలు చెల్లించిన గొల్లకురుమలందరికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## మత్స్యగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఆదివారం యాదాద్రి జిల్లా శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాల్లో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఒకటని అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# స్వేచ్ఛ తెలంగాణ ఆధ్వర్యంలో స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ అభివృద్ధి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలుగు భాషలోని స్థానిక యాసలను సంగ్రహించాలన్న ఉద్దేశంతో స్వేచ్ఛ తెలంగాణ స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ ను రూపొందించింది. స్వేచ్ఛ తెలంగాణ సంస్థ మొట్టమొదటి సారి తెలుగు ఆపరేటింగ్ సిస్టమ్, ఏఐ చందమామ కథలను రూపొందించింది. ఇది రెండో ప్రయత్నం. తెలుగు వాయిస్ అసిస్టెంట్‌ను అభివృాద్ధి చేయడానికి, ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఈరోజు ఏఐ తెలుగు కచేరీ గచ్చిబౌలి లో నిర్వహించారు. గాయకుడు, స్వరకర్త రామ్ మిరియాల కచేరీలో పాడతారు. స్వేచ్ఛ గొంతుక ప్రాజెక్ట్ అనేది తెలుగు భాషలో కంప్యూటర్లు, ఫోన్లు మనుషుల్లా మాట్లాడేలా శిక్షణ ఇచ్చే కార్యక్రమం. ఫిబ్రవరి 2024 చివరి నాటికి పది వేల గంటల వాయిస్ డేటాను సేకరించే లక్ష్యంతో ఉంది.

## పీఎం కిసాన్ ఈకేవైసీ తప్పనిసరి చేయించుకోవాలి

### –మండల వ్యవసాయాధికారి తులసి



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 18) ఃపట్టాదారు పాసుపుస్తకం ఉండి పీఎం కిసాన్ డబ్బులు ఖాతాలో పడుతున్న రైతులు ఈకేవైసీ ఆప్‌డేట్ ప్రక్రియను తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి తులసి తెలిపారు.మండల పరిధిలోని గుండాల గ్రామంలో ఆదివారం ఏవో తులసీ పర్యటించి మండల వ్యవసాయ విస్తరణాధికారులు నిర్వహిస్తున్న పీఎం కిసాన్ ఈకేవైసీ ఆప్‌డేట్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి తులసి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులకు పంట పెట్టుబడి సాయం అందుతున్న క్రమంలో ప్రభుత్వం ఈకేవైసీ ఆప్‌డేట్ ప్రక్రియ పూర్తయిందని, మిగితా 8శాతం మంది రైతులు విధిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈకేవైసీ ఆప్‌డేట్ ప్రక్రియను పూర్తి చేసుకోలేని యోడల తదుపరి విడుత ఖాతాలో పంట పెట్టుబడి సాయం పడదన్నారు. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం లేని రైతులు కూడా తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి స్వాతిప్రియ, గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

## 27వ డివిజన్లో వినాయకుని గుడికి భూమి పూజ

బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 18); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ ప్లాటినం ఒకటి లో వినాయకుడి గుడి కీ భూమి పూజ. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ 27 వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్లాటినం 01 లో వినాయకుని గుడి భూమి పూజ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆదిదేవునికి ప్రత్యేక పూజలు చేయడానికి అవసరమైన అన్ని రకాల సహ సహకారాలతో వినాయకుని గుడి కడుతున్న ప్రజలందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, కాలనీవాసులు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 32వ డివిజన్‌లో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 18); బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32 వ డివిజన్ లో శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ పారిజాత రెడ్డి హాజరై అమే మాట్లాడారు... శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు జరుపుకుంటున్న బంజారా సోదరి సోదరీమణు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తో పాటు కార్పొరేటర్లు రాళ్ల గూడెం సంతోష శ్రీనివాసరెడ్డి, గట్టు బాలకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): బైక్ – ఆటో ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన కడ్తాల్ – తలకొండపల్లి రహదారి టాక్‌రాజ్‌గూడ సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మక్తమాధారం గ్రామానికి చెందిన యాట వెంకటేష్ అనే వ్యక్తి తనసొంత పనులపై కడ్తాల్ పట్టణానికి వెళ్లి తిరిగి మక్తమాధారం బైక్‌పై వెళ్తున్న క్రమంలో టాక్‌రాజ్‌గూడ శివారులో బైక్‌ను ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్‌కు కాలు విరిగి గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించి వెంకటేష్ ను చికిత్సనిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# జర్నలిస్ట్ ఉదయ్ శంకర్ మృతి బాధాకరం

## టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి రాఘవేందర్





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః జర్నలిస్టు ఉదయ్ శంకర్ మృతి బాధాకరమని టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి, సూర్య దినపత్రిక జిల్లా ప్రతినిధి రాఘవేందర్ అన్నారు. చౌడాపూర్ మండల సూర్య దినపత్రిక జర్నలిస్టు ఉదయ్ శంకర్ హార్ట్ ఎటాక్ మరణించడంతో ఆదివారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం సూర్య దినపత్రిక జిల్లా రిపోర్టర్స్ ఆధ్వర్యంలో 11,500 రూపాయలను, అదేవిధంగా టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ రంగంలో ఉదయ శంకర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రకాష్, అశోక్, సుధాకర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశానుసారం ఆర్థిక సాయం అందజేత

గుండెపోటుతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ ఉదయ్ శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని టియుడబ్జేఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి రాఘవేందర్ తెలియజేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మండల తహసిల్దార్ ప్రబులుకు తెలియజేయడంతో తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ లింగప్పతో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జడ్పీ చైర్‌పర్సన్ సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జుంటుపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు విజయ్ కుమార్



యాలాల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః యాలాల మండలం:పరిధిలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు రామచందర్,యాలాల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అశలప్ప కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ పృధ్వీరాజ్ గౌడ్,చాకలి శ్రీనివాస్,మంగలి నర్సిములు, రాములు,బుడ్డెం అంజిలప్ప, తెలుగు రమేష్ జుంటుపల్లి పైలట్ గోసై మల్లప్ప,ర్యాలపేట ఎల్లప్ప,అంబప గ్రామస్తులుబిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గాంధీభవన్ లో వికారాబాద్ జెడ్పిచైర్ పర్సన్ సునీతమ్మ అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆమెను జుంటుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా పరిషత్ నిధులనుండి గ్రామ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని సూచించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః దోమ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి శేఖర్ రెడ్డి పుత్రుడు విష్ణువర్ధన్ రెడ్డి వివాహ వేడుకలు పాల్గొని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి,రఘు శ్రీనివాస్,బల్ రెడ్డి, జావేదు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 17): మండలంలోని వెంకటాపూర్‌లో ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు, శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము డైరక్టర్ కందుల కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భద్రారెడ్డి హాజరు కాగా ప్రత్యేకంగా తయారు చేయించిన 70 కిలోల కేక్‌ను ఆయన కేక్‌కట్ చే శారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 18): మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ప్రతాప్‌సింగారంలోని ఆయన నివాసంలో నిర్వహించగా, ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్ పాల్గొని సుధీర్‌రెడ్డికి తలపాగ పెట్టి, గదను బహుకరించి శాలువాతో సన్మానించి కేక్‌కట్ చేయించారు.

### బీసీల 93 ఏళ్ల కలను నెరవేర్చిన దార్శనికుడు రేవంత్ రెడ్డి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :కులగణన కోసం బీసీలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, బీసీలు గత 93 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల సాకారం అయ్యేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందడుగు వేసి బడుగులకు బటసారిగా నిలిచారని బీసీ పొలిటికల్ జెఎసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్కులోని అమరవీరుల స్థూపం ఎదుట బీసీ నాయకులతో కలిసి రేవంత్ రెడ్డి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

### గురుకుల పాఠశాలలో ఉద్యోగం సాధించిన యువకుడు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన బి.మల్లేశ్ గురుకుల పాఠశాలలో పీడీ (ఫిజికల్ డైరెక్టర్) ఉద్యోగం సాధిం చాడు. మల్లేశ్ ఉస్మానియా యూనివర్సిటీ సీపీజీ ఈటీ–2020లో యంపీ ఈడీ 16వ ర్యాంకు సాధించాడు. ఈ క్రమంలో గురుకుల పాఠశాలల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడగా పరీక్ష రాశాడు. ఇటీవలే విడుదలైన పరీక్షా ఫలితాల్లో గురుకుల పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగానికి ఎంపికయ్యాడు. దీంతో ఆదివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రకాశ్‌రాజ్ తదితరులు మల్లేశ్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః యాలాల్ మండల కేంద్రంలో ఆదివారం హోటల్ సత్యనారాయణ కుమారుడి వివాహ వేడుకలో తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాలల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సోదరుని కలిసిన మండల్ సోషల్ మీడియా కోఆర్డినేట్ శంకర్ నాయక్



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః మండల పరిధిలోని ముకుందాపూర్ గ్రామనికి చెందిన హైదరాబాద్ జూబ్లీహిల్స్ కాలనీలో తెలంగాణ ముఖ్య మంత్రిఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇన్చార్జి తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యాలాల మండల్ సోషల్ మీడియా కోఆర్డినేట్ శంకర్ నాయక్ తదితరులు కలిశారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 18): మండలంలోని ప్రతాప్‌సింగారంలో జరిగిన మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సల్మాన్‌ఖాన్ పాల్గొని సుధీర్‌రెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించి, కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుదాఘాతానికి మృతి చెందిన కుటుంబానికి

# రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన మాజీ మంత్రి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 18); విద్యుదాఘాతానికి గురై అకాల మరణం చెందిన పి. శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబానికి రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు ను ఎమ్మెల్యే సబితా రెడ్డి అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 41 డివిజన్ కాంట్రాక్టర్ కార్పొరేటర్ దయానంద ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లెల్ల గూడ కమలానగర్ కాలనీ 41 డివిజన్ కు చెందిన పులకరం శ్రీనివాస్ ముదిరాజ్ విద్యుదాఘాతానికి గురై అకాల మరణం చెందిన కారణంగా భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బాధితుల కుటుంబానికి రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా అందజేశారు. అలాగే విద్యుత్ సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడనుండి కూడా ఆర్థిక సహాయం అందేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ కూడా అందే విధంగా సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి అర్కల భూపాల్ రెడ్డి కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ బాధితుని కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప గురుస్వామి సతీష్‌నాయర్ మృతి

-అంతిమయాత్రల్లో పాల్గొని పాడేమోసిన ఎమ్మెల్యే వీర్లపల్లి, మాజీ జడ్పిటిసిశ్యాంసుందర్‌రెడ్డి -ప్రజల్లో దైవభక్తిని పెంపొందించిన సతీష్‌నాయర్ దైవాంససంభూతుడని కీర్తించిన ఎమ్మెల్యే



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): నందిగామ మండల కేంద్రం అయ్యప్పటెంపుల్‌కు చెందిన సతీష్‌నాయర్ గురుస్వామి మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి సతీష్‌నాయర్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో వారు పాల్గొని సతీష్‌నాయర్ పాడేమోశారు. అంత్యక్రియల అనంతరం ఎమ్యెల్యే మాట్లాడుతూ ప్రజల్లో దైవభక్తిని పెంపొందించిన సతీష్‌నాయర్ గురుస్వామి దైవాంససంభూతులని కీర్తించారు. దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనతో ప్రజలను చైతన్యపరిచి సన్మార్గంలో నడిపించిన ఆయన మృతి విషాదకరమన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్యెల్యే వీర్లపల్లి చెప్పారు.ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నర్సింహులు, ఎంపిటిసి దేపల్లె కుమారస్వామిగౌడ్, నాయకులు బి.జంగయ్య గౌడ్, పిట్టల రాములు, జటావత్ లక్ష్మణ్ నాయక్, రంగాపూర్ రాజశేఖర్ గౌడ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఏడూ మంది అరెస్ట్

- రూ 12,210 స్వాధీనం - తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః తాండూరు పట్టణ సమీపంలోని దస్తగిరి పెట్ ఏరియా లో గలా మైసమ్మ గుడి దగ్గర పేకాట ఆడుతున్న ఏడూ మందిని ఆదివారం నాడు తాండూరు టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.వారి నుండి 12210 రూపాయల తోపాటు ఏడూ సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు టౌన్ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు. అరెస్ట్ ఐన వారిలో పురుషోత్తం, ఆంజనేయులు, భీమమ్మ, శ్రీనివాస్, వెంకటేశం, సాదిక్, దస్తప్ప లు ఉన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు.

# మల్లన్న జాతర ఉత్సవాలు ప్రత్యేక పూజలు

- రామాలయపున నిర్మాణానికి నా వంతు సాయం
- గ్రామాల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తాం
- తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి







తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః తాండూరు మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున దేవాలయంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు అందులో భాగంగా ఆదివారం శ్రీ మల్లికార్జున జాతర ఉత్సవంలో తాండూర్ శాసనసభ్యులు భుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామానికి ఎమ్మెల్యేగా గెలిచాక మొదటిసారి రావడంతో గ్రామస్తులు వివేకానంద యువజన సంఘం నాయకులు రాజు ఉప్పరి, గ్రామ పెద్దలు నరసింహులు బాల్రెడ్డి నాగరాజు, శ్రీశైలం ఆధ్వర్యంలో ఈ ఎమ్మెల్యే గారికి గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు నారాయణపూర్ నుండి తాండూర్ కు వెళ్లే రహదారిని సమస్యను త్వరలో పరిష్కరిస్తానని పేర్కొన్నారు గ్రామంలో పురాతన రామ మందిర నిర్మాణానికి నా వంతు సహక సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్సి జిల్లా డైరెక్టర్ , ఎల్మకన్న సొసైటీ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మే శ్రీనివాస్, అజయ్ ప్రసాద్ గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.